పిల్లలతో మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ జడ్జి క్షమాదేశ్ పాండే, అనితారెడ్డి

పిల్లల విద్య, రక్షణ, సౌకర్యాలపై నిర్లక్ష్యం వద్దు

డీఎల్ఎస్ఏ జడ్జి క్షమాదేశ్ పాండే, అనితారెడ్డి

హనుమకొండ, ఫిబ్రవరి 12 : పిల్లల విద్య, రక్షణ, సౌకర్యాలపై నిర్లక్ష్యం వద్దని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ (డీఎల్ఎస్ఏ) జడ్జి క్షమాదేశ్ పాండే, వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ అనితారెడ్డి పేర్కొన్నారు. బుధవారం హనుమకొండలోని రీచ్ అనాథ పిల్లల ఆశ్రమం, నవ్యశ్రీ మనోవికాస కేంద్రం, ప్రభుత్వ హాస్టళ్లు, ఆనంద నిలయం, బీసీ బాలికల హాస్టల్, అర్బన్ రెసిడెన్షియల్, బాలుర హాస్టల్ సందర్శించారు. పిల్లలకు అందిస్తున్న భోజనం నాణ్యత, భద్రతలో తీసుకుంటున్న జాగ్రత్తలు, విద్యకు సంబంధించిన విషయాలు, వంటశాల, పరిసరాలు, నీటి శుభ్రత తదితర అంశాలు పరిశీలించారు. పిల్లలతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పిల్లల భద్రత, ఆరోగ్య విషయంలో సిబ్బంది, వార్డెన్లు, నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. 18 సంవత్సరాల్లోపు పిల్లలు జువైనల్ జస్టిస్ యాక్ట్ పరిధిలో ఉంటారని, ఆ నిబంధనలను ప్రతి సంస్థ పాటించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంస్థలు, హాస్టళ్ల నిర్వాహకుడీప, శ్రీకాంత్, ప్రసన్న కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగ్గురు పిల్లలతో వివాహిత అదృశ్యం

కమలాపూర్, ఫిబ్రవరి 12 : మండలంలోని ఓ గ్రానైట్ కంపెనీలో జేసీబీ ఆపరేటర్ గా పనిచేస్తున్న పోడేటి మహేందర్ భార్య సుకన్య తన ముగ్గురు పిల్లలతో కలిసి అదృశ్యమైనట్లు సీఐ హరికృష్ణ బుధవారం తెలిపారు. వరంగల్ జిల్లా సంగెం మండలం పల్లార్‌గూడ గ్రామానికి చెందిన మహేందర్ తన భార్యాపిల్లలతో కమలాపూర్‌లో ఉంటున్నాడు. సుకన్య భర్తతో గొడవపడి తన ముగ్గురు పిల్లలను తీసుకుని ఈ నెల 10న ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

రన్నింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి

కాజీపేట, ఫిబ్రవరి 12 : భారత రైల్వేలో దీర్ఘకాలంగా ఉన్న లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (ఏఐఎల్ఆర్ఎస్ఏ) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు హనుమయ్య డిమాండ్ చేశారు. కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో బుధవారం ఏఐఎల్ఆర్ఎస్ఏ సికింద్రాబాద్ రైల్వే డివిజన్ అధ్యక్షుడు ఏవీఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ డివిజనల్ కన్వెన్షన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఎల్ఆర్ఎస్ఏ జెండా ఏగురవేశారు. ఏఐఎల్ఆర్ఎస్ఏను స్థాపించడంలో కీలక పాత్ర వహించిన ఎంఎన్ ప్రసాద్‌కు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. లోకో రన్నింగ్ స్టాఫ్ కార్మికులకు 25శాతం అలవెన్స్ పెంచాలన్నారు. రైల్వేలో సేఫ్టీ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న లోకో రన్నింగ్ స్టాఫ్ కార్మికులకు బోర్డు నిబంధనల ప్రకారం విశ్రాంతి కల్పించాలన్నారు. ఈస్ట్‌కోస్ట్ జోనల్ ప్రెసిడెంట్ చోబే, కేంద్ర కమిటీ జాయింట్ సెక్రటరీ రాణా, డివిజన్ సెక్రటరీ శ్రీజిత్ పాల్గొన్నారు.

డిస్నీల్యాండ్‌లో స్వయంపాలన దినోత్సవం

దామెర, ఫిబ్రవరి 12 : మండలంలోని ఓగులాపురం సమీపంలోని డిస్నీల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో బుధవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేశారు. పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి స్వయంపాలన దినోత్సవం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకుని తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని కోరారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేసి అభినందించింది. కరస్పాండెంట్ శోభారాణి, డైరెక్టర్లు రాకేశ్‌భాను, దినేశ్‌చందర్, విద్యార్థులు కార్తికేయ, వాసు, లక్ష్మీప్రసన్న, కొలను కావ్య, శ్రీజ, కావ్య, అక్షిత, సంజయ్, వరుణ్‌సందేశ్ పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న డిస్నీల్యాండ్ విద్యార్థులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

WANTED

jobs Apply Now!

★ Wanted PRO's / Agents for MBBS, B.Tech Abroad Admissions. Contact Immediately Cell: 8121554649
NTW-326594

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నిర్దేశిత లక్ష్యం సాధించకుంటే చర్యలు

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- పన్నుల వసూళ్ల పురోగతిపై అధికారులతో సమావేశం

పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్ష చేస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఫిబ్రవరి 12 : పన్నుల వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాలను సాధించకుంటే చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హెచ్చరించారు. బుధవారం కార్పొరేషన్‌లో పన్నుల విభాగం అధికారులతో పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పన్నుల వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే వారంలోగా వసూళ్లలో పురోగతి లేకుంటే ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి రోజు పన్నుల వసూళ్లపై డిప్యూటీ కమిషనర్లు దృష్టి సారించాలన్నారు. క్షేత్రస్థాయిలో పన్నుల వసూళ్ల తీరును పరిశీలించాలన్నారు. పన్నుల వసూళ్ల లక్ష్యం రూ.117.34 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ. 48.27 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు వివరించారు. అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రవీందర్, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, ఆర్‌వోలు షహజాదీ బేగం, శ్రీనివాస్, యూసుఫొద్దీన్ పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శివాని ప్రభంజనం

శ్రీతేజ — హన్సిక — రమేశ్ — తరుణ్ — అన్వర్‌పాషా

హసన్‌పర్తి, ఫిబ్రవరి 12 : కొన్నేళ్లుగా కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఫలితాలు సాధిస్తూ బుధవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయదుందుబి మోగించినట్లు కళాశాల కరస్పాండెంట్ టీ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. కే శ్రీతేజ 97.97, జీ రమేశ్ 95.88, జీ తరుణ్ 95.66, ఎన్ హన్సిక 95.30, ఎండీ అన్వర్‌పాషా 94.84 పర్సంటేజ్ సాధించి ర్యాంకులు పొందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిభావంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం అందరికీ సాధ్యమేకానీ.. సాధారణ విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం ఒక్క శివానికే సాధ్యమన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ స్వామి, ప్రిన్సిపాల్ జీ సురేందర్ రెడ్డి, వీ చంద్రమోహన్, డైరెక్టర్లు టీ రాజు, ఎన్ రమేశ్, ఏ మురళీధర్, వీ సురేశ్, ఎస్ సంతోష్‌రెడ్డి అభినందించారు.

శిక్షణ ఇస్తున్న మాస్టర్ ట్రైనర్

ఎన్నికల ప్రక్రియలో ఆర్‌వో, ఏఆర్‌వోలు కీలకం

హనుమకొండ, ఫిబ్రవరి 12 : ప్రాదేశిక ఎన్నికల ప్రక్రియలో ఆర్‌వో, ఏఆర్‌వోలదే కీలకపాత్ర అని జడ్పీ డిప్యూటీ సీఈవో రవి అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఈవో అధ్యక్షతన ఆర్‌వో, ఏఆర్‌వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం హనుమకొండ డివిజన్‌లోని 37 మంది ఆర్‌వోలు, 37మంది ఏఆర్‌వోలకు, మధ్యాహ్నం పరకాల డివిజన్‌లోని 21 మంది ఆర్‌వోలు, 21 మంది ఏఆర్‌వోలు, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన 13 మంది ఆర్‌వోలకు శిక్షణ ఇచ్చినట్లు డిప్యూటీ సీఈవో తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్ పాల్గొన్నారు.

రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్‌కు జరిమానా

బిర్యానీ పాయింట్‌లో తనిఖీ చేస్తున్న బల్దియా ఎంహెచ్‌వో రాజేశ్ బృందం

వరంగల్, ఫిబ్రవరి 12 : వరంగల్ పరిధిలోని ఖమ్మం రోడ్డులో ఉన్న రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్‌లో తనిఖీ చేసిన బల్దియా అధికారులు జరిమానా విధించారు. బుధవారం బల్దియా ప్రజారోగ్య విభాగం అధికారులు ఎంహెచ్‌వో రాజేశ్ నేతృత్వంలో తనిఖీలు నిర్వహించారు. ఫ్రీజ్‌లో నిల్వ ఉంచిన బిర్యానీని అధికారులు గుర్తించారు. అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేస్తుండడాన్ని గమనించి బిర్యానీ పాయింట్ నిర్వాహకులకు రూ.20వేల జరిమానా విధించారు. మళ్లీ ఇలాంటి పరిస్థితులు పునరావృతం అయితే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌రాజ్ పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ..

ఆత్మకూరు, ఫిబ్రవరి 12 : అగ్రంపహాడ్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కందకట్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో క్రమశిక్షణ, అంకితభావం నైపుణ్యాలు అలవడుతాయన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు.

బెల్టు షాపులను తక్షణమే తొలగించాలి

ఐనవోలు, ఫిబ్రవరి 12 : మండల కేంద్రంలో బెల్టు షాపులను తక్షణమే తొలగించాలని సామాజిక కార్యకర్త రాజారపు రాజ్‌కుమార్ కోరారు. బుధవారం ఖిలా వరంగల్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన ఎస్సై రమాదేవికి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో బెల్టు షాపుల దందాతో మద్యం విచ్చలవిడిగా లభ్యమవుతున్నదన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గుట్కా అంబర్ ప్యాకెట్లు అమ్ముతున్న నిందితుడి అరెస్ట్ చూపుతున్న సీఐ సంతోశ్

భారీగా గుట్కా, అంబర్ ప్యాకెట్ల పట్టివేత

ఆత్మకూరు/కాజీపేట/కమలాపూర్/సుబేదారి, ఫిబ్రవరి 12 : అక్కంపేట గ్రామానికి చెందిన మొయినుద్దీన్ అక్రమంగా గుట్కా, అంబర్ ప్యాకెట్లు విక్రయిస్తుండగా బుధవారం పట్టుకున్నట్లు సీఐ సంతోశ్ తెలిపారు. కొంతకాలంగా మొయినుద్దీన్ అక్రమంగా గుట్కా, అంబర్ ప్యాకెట్లను మండలంలోని కిరాణా దుకాణాలకు సరఫరా చేస్తున్నాడనే సమాచారం మేరకు ఇంట్లో సోదాలు చేయగా రూ.7,928 విలువైన గుట్కా, అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. మొయినుద్దీన్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కాజీపేట : కాజీపేట పట్టణంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుట్కాలు పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐ బాబూలాల్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పలు దుకాణాల్లో గుట్కాలను అక్రమంగా నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. సుంచు వెంకటేశ్వర్లు కిరాణా దుకాణంలో దాడాపు రూ.32,500 విలువైన గుట్కా ప్యాకెట్లు సీజ్ చేసినట్లు తెలిపారు. తదుపరి విచారణ కోసం నిందితుడిని కాజీపేట పోలీస్ స్టేషన్‌లో అప్పగించామని చెప్పారు.

కమలాపూర్ : గూడూరు గ్రామంలోని కిరాణా షాపులో గుట్కా ప్యాకెట్లు పట్టుకున్నట్లు సీఐ హరికృష్ణ తెలిపారు. దేవులపల్లి కోటేశ్వర్ కిరాణా షాపులో రూ.4వేల విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కోటేశ్వర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

సుబేదారి : హనుమకొండ పోలీసు స్టేషన్ పరిధిలో కుమార్‌పల్లిలో ఎండీ హబీబుద్దీన్ అహ్మద్ నివాసంలో రూ.1.15 లక్షల విలువైన గుట్కా ప్యాకెట్లు పట్టుకున్నామని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి గుట్కా ప్యాకెట్లు పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు.

కేయూలో విద్యార్థుల ఆందోళన

మెస్‌లో వసతులు కల్పించాలని నిరసన

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 12 : కాకతీయ యూనివర్సిటీ అధికారులు అద్దాల మేడలు, ఏసీల్లో ఉంటూ రూ.లక్షల్లో జీతాలు తీసుకుంటూ తమ సమస్యలు పట్టించుకోవడం లేదని విద్యార్థులకు ఆందోళనకు దిగారు. గురువారం కేయూలోని కామన్ మెస్‌లో సరైన వసతులు లేవని విద్యార్థులు నిరసన చేపట్టారు. మెస్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న హనుమకొండ, కేయూ పోలీసులు అక్కడికి చేరుకుని వారిని సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ వినలేదు. కొత్త మెస్ ఓపెన్ చేయాలని, మంచి ఫుడ్ పెట్టడం లేదని మండిపడ్డారు. యూనివర్సిటీ అధికారులకు ఎన్నిసార్లు తమ సమస్యలు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అక్కడే బైఠాయించారు. రిజిస్ట్రార్ రామచంద్రం అక్కడికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు అక్కడి నుంచి కేయూ మొదటి గేట్ వద్దకు చేరుకుని అక్కడ బైఠాయించి ఆందోళనకు దిగారు.

వ్యవసాయ పరిశోధనా స్థానం వద్ద ఎంజేపీ విద్యార్థులు

క్షేత్ర పర్యటనకు 'జ్యోతిబా పూలే' విద్యార్థులు

శాయంపేట, ఫిబ్రవరి 12 : పీఎంశ్రీలో భాగంగా శాయంపేట మహాత్మా జ్యోతిబా పూలే బాలుర పాఠశాల విద్యార్థులు బుధవారం క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ములుగు రోడ్డు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. వివిధ రకాల పంటలను గురించి శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకున్నారు. హనుమకొండలోని జంతు ప్రదర్శనశాల, వెయ్యిస్తంభాల గుడి, వరంగల్ కోటను సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపల్ రేవతి ఉన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు

విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

కాజీపేట, ఫిబ్రవరి 12 : పట్టణంలోని మేధా కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం విద్యార్థులకు కలెక్టర్ ప్రావీణ్య ప్రశంసా పత్రాలు, మెడల్స్‌తో పాటు ట్రోఫీ అందజేసి అభినందించారు. కార్యక్రమంలో డీఈవో వాసంతి, కరాటే మాస్టర్ రామ్మోహన్ పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిని నియమించరా?

పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకురాలు అనూష, కేయూ కన్వీనర్ బాలు

సమావేశంలో మాట్లాడుతున్న అనూష

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 12 : తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తి కావస్తున్నప్పటికీ ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకురాలు పీ అనూష, కేయూ కన్వీనర్ బాలు మండిపడ్డారు. బుధవారం కేయూలో పీడీఎస్‌యూ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో విద్యారంగాభివృద్ధి, విద్యార్థుల సంక్షేమంపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని, మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక విద్యలో విద్యా హక్కు చట్టానికి భిన్నంగా కేంద్రం తీసుకువచ్చిన డిటెన్షన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, మోదీ ప్రభుత్వం యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేందుకు తీసుకువచ్చిన యూజీసీ ముసాయిదా- 2025ను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. అమెరికాలో భారతీయ పౌరులపై డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొనసాగిస్తున్న దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నాయకులు గణేశ్, యాదగిరి, హరికృష్ణ, గని, రాజశేఖర్, రాజ్‌కుమార్, సాయి, నాగరాజు, చందన, సాధన, మానస, శ్రీజ పాల్గొన్నారు.

14న జేఎన్ఎస్‌లో అథ్లెటిక్స్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 12 : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14న హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లో అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి తెలిపారు. మెన్, ఉమెన్ 100, 400 మీటర్ల పరుగుపందెం, ఆల్ త్రోస్ అండ్ ఆల్ జంప్స్, అండర్ 20 బాయ్స్, గర్ల్స్ 100, 400 మీటర్స్, ఆల్ త్రోస్ అండ్ ఆల్ జంప్స్, అండర్ 18 ఆల్ ఈవెంట్స్, అండర్-16 100, 400, ఆల్ త్రోస్ అండ్ ఆల్ జంప్స్, అండర్-14 ఏ,బీ,సీ ట్రయథ్లాన్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటలకు పోటీలు నిర్వహించనున్నట్లు, ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 18, 19న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే 11వ తెలంగాణ స్టేట్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు 93901 04499 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రేషన్ బియ్యం సీజ్

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 12 : మండలంలోని వంగర గ్రామంలో మంగళవారం రాత్రి రేషన్ బియ్యం పట్టుకున్నట్లు తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు ఆర్ఐ రాజు పంచనామా నిర్వహించి నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆ బియ్యాన్ని రేషన్ డీలర్ చాంద్ పాషాకు అప్పగించామని తెలిపారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

శాయంపేట, ఫిబ్రవరి 12 : బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం జరుగుతుందని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరకాలలోని జీఎంఆర్ గార్డెన్‌లో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఈ సమావేశానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో గండ్ర దంపతులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య, మహిళా కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల అధ్యక్షులు, గ్రామ శాఖల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, యూత్ నాయకులు హాజరు కావాలని కోరారు.

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

సీబీఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

హసన్‌పర్తి, ఫిబ్రవరి 12 : ప్రతి విద్యార్థి వివేకానందుడు, అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సీబీఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ సూచించారు. ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాల వార్షికోత్సవం స్పందన్-2025 వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనారాయణతో పాటు పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు వారి తల్లిదండ్రులు గర్వపడేలా చేయాలని, అలాగే చదువుకున్న పాఠశాలకు వారే ముఖ్యఅతిథిగా రావాలని, విద్యార్థుల సంతకం భవిష్యత్‌లో ఆటోగ్రాఫ్‌గా మారాలని సూచించారు. భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రమశిక్షణ గల విద్యార్థులను ఆర్బిట్ పాఠశాల తయారు చేస్తున్నదన్నారు. వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శివప్రసాద్, డైరెక్టర్ సీహెచ్ హరికారెడ్డి పాల్గొన్నారు.

అగ్రంపహాడ్‌లో భక్తుల మొక్కులు

అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరలో మొక్కలు చెల్లించుకుంటున్న భక్తులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 12 : మీని మేడారంగా పేరొందిన అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరలో బుధవారం భక్తులు సందడి మొదలైంది. జాతరకు ఉదయం నుంచే కుటుంబసభ్యులతో తరలివచ్చి అమ్మవార్లకు కొబ్బరికాయలు, పసుపు, కుంకుమ, ఎత్తు బెల్లం, సారె చీరెలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ధర్మకర్తల మండలి సభ్యులు సకల సౌకర్యాలు కల్పించారు. అనంతరం భక్తులు జాతర పరిసరాల్లో భోజనాలు చేశారు.

అమ్మవారిపేటలో..

మడికొండ : గ్రేటర్ 44వ డివిజన్ అమ్మవారిపేటలో సమ్మక్క-సారలమ్మ మినీ జాతర ప్రారంభమైంది. తల్లుల గద్దెల వద్ద ఒడ్డెలు, పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా బల్దియా అధికారులు చర్యలు తీసుకున్నారు. పెద్ద ఒడ్డె బొరుశెట్టి శ్యాంసుందర్, చిన్న ఒడ్డె నామని శివమూర్తి, పూజారులు జంపయ్య, రాములు, సంజీవ్, సరోజన, ఉమా, జాతర చైర్మన్ కొండూరు భిక్షపతి, ఆర్గనైజర్ రాందేవ్, కోశాధికారి నాగరాజు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి

వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝూ

ఐనవోలు స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న సీపీ

ఐనవోలు, ఫిబ్రవరి 12 : ఇసుక అక్రమ